క్లుప్తంగా

ఈవోగా కృష్ణారావు బాధ్యతల స్వీకరణ



కృష్ణారావును అభినందిస్తున్న సిబ్బంది

కోటబొమ్మాళి: కోటబొమ్మాళి మేజర్ పంచాయతీ ఈవోగా నియమితులైన కె.కృష్ణారావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. కొత్తపల్లి పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న ఈయకు ఈవోగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా పంచాయతీ అధికారి ఉత్తర్వులు జారీచేసినట్లు ఇన్‌చార్జి ఎంపీడీవో నిశ్చల తెలిపారు. ఇక్కడ ఈవోగా పనిచేసిన ఆర్.యోగేశ్వరరావు రోడ్డు ప్రమాదంలో ఇటీవల మరణించారు. కాగా కృష్ణారావును వైస్ ఎంపీపీ మోయిన నాగేశ్వరరావు, సర్పంచ్ కాళ్ల సంజీవరావు, సచివాలయ సిబ్బంది అభినందించారు.

ఎమ్మెల్సీ 'నర్తు'కు సన్మానం



ఎమ్మెల్సీ రామారావును సత్కరిస్తున్న దృశ్యం

కవిటి: కొజ్జీరియా పంచాయతీలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు, ఎంపీపీ కడియాల పద్మలను గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్సీగా ఎన్నికైన తర్వాత తొలిసారి వచ్చిన రామారావు, చామంతి దంపతులతోపాటు ఎంపీపీగా తొలిసారి పంచాయతీకి వచ్చిన పద్మ, ప్రకాష్ దంపతులను దుశ్శాలువలతో సత్కరించి జ్ఞాపికల్ని అందించారు. గ్రామస్తుల అభిమానానికి నాయకులు ధన్యవాదాలు తెలియజేశారు. గ్రామాభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్, నాయకులు తడక జోగారావు, ఇప్పిలి కృష్ణారావు, బర్ల నాగభూషణం, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

ఉద్యోగ ఆనందం



అర్డర్ కాపీ అందుకున్న మురళీకృష్ణ

కాశీబుగ్గ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయంతో అనేక కుటుంబాల్లో ఆనందం వెల్లివిరిస్తోంది. 1998 డీఎస్సీ అభ్యర్థులకు తాజాగా నియామక ఉత్తర్వులు అందడంతో చాలామంది ఉపాధ్యాయ వృత్తిలోకి అడుగుపెట్టారు. బ్రాహ్మణతర్లా గ్రామానికి చెందిన పొట్నూరు మురళీకృష్ణ కూడా కాశీపురంలో ఉపాధ్యాయుడిగా విధుల్లో చేరారు. ఉద్యోగం రావడంపై మనసున్న మారాజు ముఖ్యమంత్రి జగనన్న అంటూ ఆనందం వ్యక్తం చేశారు.

డయాలిసిస్ యూనిట్లు ఏర్పాటు చేయాలని వినతి



నివాస్‌కి వినతిపత్రం అందజేస్తున్న శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి

ఇచ్ఛాపురం: ఇచ్ఛాపురం, కంచిలి, బారువ ప్రభుత్వ ఆస్పత్రుల్లో అదనంగా డయాలసిస్ సెంటర్ యూనిట్లను ఏర్పాటు చేయాలని సీడాప్ చైర్మన్ సాడి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి కోరారు. ఈ మేరకు కమిషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ జె.నివాస్‌ను అమరావతిలో గురువారం కలిసి వినతి పత్రం అందజేశారు. కవిటి, సోంపేట వద్ద ప్రభుత్వం ఏర్పాటు చేసిన డయాలసిస్ సెంటర్ల ద్వారా కిడ్నీ బాధితులకు అవసరమైన సేవలందుతున్నప్పటికీ.. అదనంగా ఇచ్ఛాపురం, కంచిలి, బారువ ఆస్పత్రుల్లో అధునాతన వసుతులతో కూడిన డయాలసిస్ సెంటర్లను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనికి సానుకూలంగా స్పందించిన కమిషనర్ నివాస్ త్వరలో కార్యచరణను రూపొందించి డయాలసిస్ సేవలు అందుబాటులోకి తీసుకొస్తామని హామీ ఇచ్చినట్లు శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి తెలిపారు.

లక్ష్మీదేవికి క్షీరాభిషేకం



అమ్మవారికి క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం

మందస: మందస పట్టణంలోని శ్రీవాసుదేవ స్వామి ఆలయంలో శ్రీలక్ష్మీదేవికి శుక్రవారం విశేష పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు, వేదపండితులు గోపినంబాళ్ల దాసు కూర్మాచార్యులు ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేకాలు చేసి, పసుపు, కుంకుమ పూజలు చేశారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించారు. శుక్రవారం కావడంతో మహిళలు వాసుదేవుని, లక్ష్మీదేవి, గోదాదేవిని దర్శించుకుని, తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు.



సోంపేట: అంబేడ్కర్ జయంతి వేడుకల్లో జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ



కవిటి: మండల పరిషత్ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం



నందిగాం: అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్, ఎంపీపీ శ్రీరామ్మూర్తి



టెక్కలి: అంబేడ్కర్‌కి నివాళులర్పిస్తున్న కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి, నాయకుడు రామ్మోహన్‌రావు

దార్శనికుడు అంబేడ్కర్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ దార్శనికుడని వక్తలు కొనియాడారు. న్యాయవాదిగా, ఆర్థిక, రాజకీయవేత్తగా, సంఘ సంస్కర్తగా, రాజ్యాంగ నిర్మాతగా ప్రజల గుండెల్లో సుస్థిరంగా నిలిచిన ఆయన ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అంబేడ్కర్ జయంతిని ఊరూరా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మహనీయుని విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి చేసిన సేవలను కొనియాడారు. కవిటి, సోంపేటలో జరిగిన కార్యక్రమాల్లో జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎమ్మెల్సీ నర్తు రామారావు పాల్గొన్నారు.



ఇచ్ఛాపురం రూరల్: ఇచ్ఛాపురం: అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎంపీపీ బోర పుష్ప



టెక్కలి: డిగ్రీ కళాశాలలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్ గోవిందమ్మ తదితరులు



మందస: బెల్లుపటియా గ్రామానికి చెందిన మట్ట ధనరాజు అంబేడ్కర్‌ను పోలి ఉంటారు. గ్రామంలోని అంబేడ్కర్ విగ్రహం ముందు అదే వేషధారణలో నిలబడి స్థానికులను ఆకట్టుకున్నారు



ఇచ్ఛాపురం రూరల్: కె.శాసనాంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న ఉపాధ్యాయులు



వజ్రపుకొత్తూరు రూరల్: అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎంపీడీవో ఈశ్వరమ్మ



సంతబొమ్మాళి: అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు



ఇచ్ఛాపురం: కేక్‌కట్ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి, ఎంపీపీ బోర పుష్ప



కవిటి: బొరివంకలో ఎమ్మెల్సీ నర్తు రామారావు, వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్



కంచిలి: నివాళులర్పిస్తున్న ఎంపీపీ దేవదాస్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు లోలాక్షి తదితరులు



కోటబొమ్మాళి: అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న తహసీల్దార్ జామి ఈశ్వరమ్మ



టెక్కలి: సబ్ కలెక్టర్ కార్యాలయంలో సిబ్బంది నివాళులు



కంచిలి: గురుకులంలో నివాళులర్పిస్తున్న డాక్టర్ టి.బాలకృష్ణ, ప్రిన్సిపాల్ ఎం.రమణ



టెక్కలి: కార్యక్రమంలో ఎమ్మెల్సీ దువ్వాడ, వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు చింతాడ మంజు



మందస: మూలిపాడులో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం



కాశీబుగ్గ: సూదికొండలో వైఎస్సార్‌సీపీ నాయకుడు శిష్టు గోపి, దళిత నాయకులు తోట సిమ్మయ్య



కాశీబుగ్గ: మున్సిపల్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో చైర్మన్ బళ్ల గిరిబాబు

మండుటెండలోనూ అదే జోరు

భానుడు భగభగమండిపోతున్నా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మాత్రం వెనక్కి తగ్గకుండా ప్రజలను కలుస్తున్నారు. 'జగనన్నే మా భవిష్యత్తు..మా నమ్మకం నువ్వే జగనన్న' కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించడంతోపాటు నాలుగేళ్లలో చేకూరిన లబ్ధిని అడిగి తెలుసుకుంటున్నారు. గృహ సారథులు, సచివాలయాల కన్వీనర్లు, వలంటీర్లు శుక్రవారం పలు గ్రామాల్లో కార్యక్రమాన్ని నిర్వహించారు. కవిటి మండలం కొజ్జీరియా పంచాయతీలో జరిగిన కార్యక్రమంలో ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్, ఎమ్మెల్సీ నర్తు రామారావు పాల్గొన్నారు.



నందిగాం: వల్లభరాయుడుపాడు గ్రామంలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్, ఎంపీపీ శ్రీరామ్మూర్తి తదితరులు



కవిటి: కొజ్జీరియాలో జరిగిన కార్యక్రమంలో సమన్వయకర్త పిరియా సాయిరాజ్, ఎమ్మెల్సీ నర్తు రామారావు



టెక్కలి: విక్రంపురం గ్రామంలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఎంపీపీ సరోజనమ్మ తదితరులు



కంచిలి: కేసరపడలో ప్రజాభిప్రాయసేకరణ చేస్తున్న నాయకులు కప్పల యుగంధర్, మెండ మురళీనాయుడు



వజ్రపుకొత్తూరు: లబ్ధిదారులకు స్టిక్కర్లను అందజేస్తున్న నాయకులు



సంతబొమ్మాళి: ప్రభుత్వ పథకాలు వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ఇచ్ఛాపురం రూరల్: కేశుపురంలో జరిగిన కార్యక్రమంలో నాయకుడు చంద్రయ్య



కోటబొమ్మాళి: పాకివలసలో ఎంపీటీసీ సభ్యుడు చుక్క లోకేష్ ఆధ్వర్యంలో కార్యక్రమం

సీఎం జగన్‌కు ఘన స్వాగతం పలుకుదాం



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్

- ఎమ్మెల్సీ దువ్వాడ

టెక్కలి: భావనపాడు పోర్టు శంకుస్థాపన కోసం వస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఘనంగా స్వాగతం పలుకుదామని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. దశాబ్దాలుగా ఉన్న భావనపాడు పోర్టు కలను తీర్చుతున్న ముఖ్యమంత్రికి ఈ ప్రాంత ప్రజలు ఎంతో రుణపడి ఉంటారన్నారు.

టెక్కలి వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద శుక్రవారం నియోజవకర్గస్థాయి నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూలపేట, విష్ణుచక్రం ప్రాంతంలో భావనపాడు పోర్టు నిర్మాణానికి శంకుస్థాపన కోసం ఈ నెల 19న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వస్తున్నట్లు వెల్లడించారు. మన ప్రాంతం అభివృద్ధి కోసం అరుదైన గౌరవాన్ని అందజేసిన సీఎంకు ఎంతో రుణపడి ఉన్నామన్నారు. పోర్టు నిర్మాణంతో ఈ ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందడమే కాకుండా దానికి అనుసంధానంగా ఎంతోమందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. సీఎంకు స్వాగతం పలికేందుకు పక్కా ఏర్పాట్లు చేయాలన్నారు. నాలుగు మండలాల నుంచి నాయకులు, కార్యకర్తలు తరలిరావాలన్నారు. సమావేశంలో టెక్కలి, సంతబొమ్మాళి జెడ్పీటీసీ సభ్యులు దువ్వాడ వాణి, పాల వసంత్‌రెడ్డి, ఎంపీపీ ఎ.సరోజనమ్మ, సర్పంచ్ జి.సుజాత, వైస్ ఎంపీపీ ఎం.కిషోర్, నాయకులు చింతాడ గణపతి, పి.జనకమోహన్‌రావు, బి.మురళి, బి.నాగేశ్వరరావు, కె.సతీష్, ఎం.అప్పారావు, ఎన్.భీమారావు, బి.మోహన్‌రెడ్డి, బి.హరి, కె.గోవింద్, ఎస్.సత్యరాజ్, జె.జయరాం, ఎం.గోపాలకృష్ణ, వై.మన్మథరావు, ఎం.నాగభూషణ్, పి.రామకృష్ణ, కె.నారాయణమూర్తి, జి.నాగు పాల్గొన్నారు.

సీఎం జగన్ పాలనలో అందరికీ లబ్ధి



మహిళతో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ విజయ, సమన్వయకర్త సాయిరాజ్

- 'గడప గడపకు మన ప్రభుత్వం'లో జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ

కంచిలి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అన్నివర్గాల వారికీ లబ్ధి చేకూరిందని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. మండపల్లి సచివాలయం పరిధి కుత్తుం గ్రామంలో 'గడప గడపకు మన ప్రభుత్వం'కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఆ కుటుంబాలను అందిన ప్రభుత్వ సాయాన్ని వివరించారు. ఏమైనా సమస్యలుంటే తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లడ్డుకేశవ పాత్రో, స్థానిక నాయకులు కీలు సత్యం, మాదిన ధనుంజయ, సూర్యం పాల్గొన్నారు.

అగ్నిమాపక సిబ్బంది సేవలు శ్లాఘనీయం



ఇచ్ఛాపురం: వారోత్సవాల కరపత్రాలను విడుదల చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రాజలక్ష్మి, తదితరులు

ఇచ్ఛాపురం: అగ్నిమాపక సిబ్బంది సేవలు మరవలేనివని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి అన్నారు. మున్సిపాలిటి పరిధి ఏఎస్‌పేట అగ్నిమాపక కేంద్రం వద్ద ఎస్ఎఫ్‌వో కె.ప్రశాంత్‌కుమార్ ఆధ్వర్యంలో అగ్నిమాపక వారోత్సవాలను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా 1944 ఏప్రిల్ 14వ తేదీన ముంబయిలో జరిగిన ఓడ ప్రమాదంలో అమరులైన అగ్నిమాపక సిబ్బందికి నివాళులర్పించారు. అనంతరం అగ్నిప్రమాదాల నివారణకు ఉపయోగించే అధునాతన పరికరాలను ప్రజలకొరకు ప్రదర్శించారు. చైర్‌పర్సన్ చేతుల మీదుగా వారోత్సవాల కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమలో మున్సిపల్ కమిషనర్ ఎన్.రమేష్, ఏఎస్ఎఫ్‌వో ఆర్.సూర్యారావు, జేసీఎస్ కన్వీనర్ సాలిన డిల్లి, ప్రకాశరావు పట్నాయక్, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

మందస: అగ్నిమాపక వారోత్సవ్రలు మందసలో ప్రారంభమయ్యాయి. తొలుత అమరవీరులకు నివాళులర్పించారు.అగ్నిమాపక కేంద్రం సిబ్బంది హెచ్.మహేశ్, పి.రామచంద్ర, బి.ప్రభాకర్, కె.మన్మథరావు, ఎస్.విజయ్‌కుమార్, కె.గున్నయ్య, ఎస్.ప్రేమ్‌చంద్ పాల్గొన్నారు.

కాశీబుగ్గ: అగ్నిమాపక వారోత్సవాలను పలాస-కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు ప్రారంభించారు. అమరులకు నివాళులర్పించారు. అగ్ని ప్రమాదాకు ఆసారం లేకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సనపల సింహాచలం, ఎస్ఎఫ్ఓ బి.సోమేశ్వరరావు, వివిధ కేటగిరీలకు చెందిన ఉద్యోగులు, సిబ్బంది భాస్కరరావు, యుగంధర్, శ్రీనివాసరావు, ప్రేమ్‌కుమార్, మన్మథరావు, రామినాయుడు, సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

సోంపేట: అగ్నిప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని స్థానిక సామాజిక ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి.దుర్యోధన, ఎంఈవో ఎస్.శివరాం ప్రసాద్ అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో వారు మాట్లాడారు. అగ్నిమాపక శాఖాధికారి ఎస్. వరహాలు, సిబ్బంది ఎస్.మోహనరావు, ఎం.రమేష్‌నాయుడు కె.భాస్కరరావు పాల్గొన్నారు.

భూసార పరీక్షలు చేయించాలి

పలాస: రైతులు విధిగా భూసార పరీక్షలు చేయించాలని పలాస ఏవో పోలారావు అన్నారు. అల్లుకోల పంచాయతీలో శుక్రవారం భూసార పరీక్షలు నిర్వహించి వాటి ప్రయోజనాలను రైతులకు వివరించారు. పంటలను ఎలా పండించాలి, ఎటువంటి విత్తనాలు వేయాలి, అందుకు ఏ ఎరువులు వాడాలి తదితర విషయాలను తెలుసుకొని, మంచి దిగుబడులు సాధించాలంటే రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. మండల సచివాలయ కన్వీనరు దువ్వాడ రవి, ఏఈవో పాపారావు పాల్గొన్నారు.

పోటీతత్వం అవసరం

కంచిలి: విద్యార్థుల్లో పోటీతత్వం ఉన్నప్పుడే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని కాశీబుగ్గకు చెందిన ఆర్థోపెడిక్ వైద్యుడు, కంచిలి గురుకుల పాఠశాల పూర్వ విద్యార్థి డాక్టర్ టి.బాలకృష్ణ అన్నారు. కంచిలిలోని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులకు, ఆర్ట్స్ టీచర్ మన్మథరావులకు విజయవాడకు చెందిన డ్రీమ్ ఆర్ట్ యంగ్ అండ్ చిల్డ్రన్ ఆర్ట్ అకాడమీ ఫైన్ ఆర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆర్ట్స్ పోటీల్లో ప్రతిభ కనబర్చారు. విద్యార్థులకు బంగారు పతకాలను డాక్టర్ బాలక్రిష్ణ చేతులమీదుగా శుక్రవారం అందజేశారు. గత నెల 27వ తేదీన విశాఖలో జరిగిన ఆర్ట్స్ ఎగ్జిబిషన్‌లో గురుకుల విద్యార్థులు 20 బంగారు, ఏడుగురు వెండి పతకాలను సాధించారు. విద్యార్థి బోనెల గోపీకృష్ణ బంగారు పతకంతోపాటు జాతీయ స్థాయిలో బాల చిత్రకళ అవార్డును దక్కించుకున్నాడు. ఉపాధ్యాయుడు డి.మన్మథరావు బెస్ట్ ఆర్ట్ టీచర్ అవార్డు పొందారు. కార్యక్రమంలో గురుకుల ప్రిన్సిపాల్ ఎం.రమణ పాల్గొన్నారు. అలాగే డి.జి.పురం జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన వివిధ పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి బహుమతులు ప్రదానం చేశారు.



గురుకుల విద్యార్థులకు పతకాలు ప్రదానం చేస్తున్న బాలకృష్ణ, ప్రిన్సిపాల్ రమణ